క్లుప్తంగా

ఫుల్‌స్టాక్ ఫ్యూజన్ కోర్సుతో ఉద్యోగావకాశాలు



ఫుల్‌స్టాక్ ఫ్యూజన్ కాంపిటీషన్‌లో విజేతలతో అతిథులు

గుత్తి: ఫుల్‌స్టాక్ ఫ్యూజన్ కోర్సుతో భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని గుత్తి డీఎంఈ ప్రమోద్ అన్నారు. పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎంసీఏ, బీటెక్ విద్యార్థులకు ఫుల్ స్టాక్ ఫ్యూజన్ అప్లికేషన్ ద్వారా వెబ్, మొబైల్‌కు సంబంధించిన రకరకాల అప్లికేషన్లను డెవలప్‌పై పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన శుక్రవారం విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమానికి డీఎంఈ ప్రమోద్ హాజరై ఫుల్ స్టాక్ ఫ్యూజన్ గురించి వివరించారు. కళాశాల ఎండీ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురయ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తస్వీర్, నిర్వాహకులు ఇంతియాజ్ బాషా, ఆయా విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

యల్లనూరు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. రికార్డులు లేని పలు వాహన యజమానులకు జరిమానా విధించారు.

మొక్కలు నాటేందుకు సిద్ధం చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ వీరరాజు

యల్లనూరు: మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కింద పండ్లమొక్కల కోసం దరఖాస్తు చేసుకున్న అన్నదాతలు గుంతలు తీసుకొని మొక్కలు నాటేందుకు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ వీరరాజు సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పండ్లమొక్కల పెంపకంపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. వచ్చే నెల 16 నుంచి సామాజిక తనిఖీ బృందాలు మండలానికి వస్తున్నాయని, రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలన్నారు. పనులు అడిగిన ప్రతి కూలీకి పనులు కల్పించాలన్నారు. ఏపీఓ షబ్బీర్‌బాషా, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నెట్టికంటుడి సన్నిధిలో సోము వీర్రాజు



ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న సోము వీర్రాజు

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు శుక్రవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఆయనకు స్వామి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.

ఉపాధ్యాయుడికి సత్కారం



ఉపాధ్యాయుడు చంద్రమోహన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో తిమ్మాపురం జెడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు దాసరి చంద్రమోహన్, 7వ తరగతి విద్యార్థి సందీప్ పాల్గొన్నారు. బాల సాహిత్య వికాస కేంద్రాలు అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్టిలో ఉపాధ్యాయుడు చంద్రమోహన్, బాల రచయితల ఇష్టాగోష్టిలో విద్యార్థి సందీప్ ప్రతిభ కనబరచి అవార్డును సొంతం చేసుకున్నారు. శుక్రవారం వారిని పాఠశాలలో హెచ్‌ఎం నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించడంతోపాటు సన్మానించారు.

అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్: స్థానిక సీపీఐ కాలనీ సమీపంలో ఎస్‌టీపీ-1కు సంబంధించి అండర్ డ్రైనేజీ (యుజీడీ) పైప్ మరమ్మతు పనులను శుక్రవారం ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణంలో ప్రభుత్వాస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.

విద్యారంగానికి సీఎం జగనన్న పెద్దపీట

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేశారని, పేద విద్యార్థుల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూలులో ఎంఈఓ నాగరాజు అధ్యక్షతన పదవ, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పరస్కారాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సన్మానించారు. పదో తరగతిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, ఇంటర్‌లో గ్రూపుల వారీగా నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున నగదు బహుమతి అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థులకు సీఎం జగనన్న మేలు చేకూర్చారన్నారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, యాడికి ఎంఈఓ కాశప్ప, ఏపీ మోడల్ స్కూలు హెచ్‌ఎం లావణ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



అవార్డు గ్రహీతలతో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి తదితరులు

బుక్కరాయసముద్రం: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. శుక్రవారం వెంకటాపురం జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న ఆణిముత్యాల కింద టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. ముందుగా ఎంపీపీ పాఠశాలలో తరగతి గదులను వంట గదులను పరిశీలించారు. పిల్లలకు వండిన వంటను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కిష్ బేగం, పీసీ చైర్మన్ కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామిడి: ఎద్దులపల్లి జెడ్పీహైస్కూల్‌లో శుక్రవారం హెచ్‌ఎం జగన్మోహన్ ఆధ్వర్యంలో టెన్త్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీ వెంకటరమణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా భోదన జరుగుతోందని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. శుక్రవారం చిత్రచేడు, పెద్దవడుగూరు జెడ్పీ హైస్కూళ్లలో టెన్త్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామన్నారు. అనంతరం తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులకు శుక్రవారం జగనన్న ఆణిముత్యాలు అవార్డులను ప్రదానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, హెచ్‌ఎం ధనలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు



పామిడిలో విద్యుత్‌స్తంభాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పామిడి: పామిడిలో శుక్రవారం ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి చొరవతో ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. మూడు నెలల క్రితం పామిడిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వైవీఆర్ విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయించారు. ఇందులో భాగంగా పామిడికి 160 కిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్లు 5, 300 విద్యుత్‌స్తంభాలు, ఇతరత్రా విద్యుత్ సామగ్రిని కేటాయించారు. ఏఈ మధుసూధన్‌రావు, వైఎస్సార్‌సీపీ పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్ సమక్షంలో విద్యుత్ సిబ్బంది శుక్రవారం సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

'జగనన్న విద్యా కానుక' వరం



విద్యార్థులకు కిట్లు అందిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ



విద్యార్థికి పుస్తకాలు అందిస్తున్న భోగతి నారాయణరెడ్డి

నార్పల: స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, సర్పంచు మన్నీల సుప్రియ జగనన్న విద్యా కానుక కట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా నిలపాలనే లక్ష్యంతో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేసిందన్నారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతిదీవెన పథకాలు అమలు చేస్తోందన్నారు. ఎంపీటీసీ బాలనాగి భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ సంగీతకుమారి తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: జగనన్న విద్యా కానుక పేద విద్యార్థులకు వరంలాంటిదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ భోగతి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెన్నపూసపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. హెచ్‌ఎం శ్రీనివాసగుప్త, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

గుంతకల్లు: పట్టణంలోని సంత మార్కెట్ సమీపంలోని రైల్వే మోరీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. పాతూరుకు చెందిన నాగరాజు, అతని అక్క శ్యామల బైక్‌పై కసాపురం వైపు వెళ్తుండంగా కసాపురం రైల్వే మోరీ వద్ద అటువైపు నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ఢీకొంది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. వెంటనే గాయపడిన వారిని 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు వారిని అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

గుత్తి రూరల్: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి సమీపంలో శుక్రవారం వేకువజామున లారీ అదుపు తప్పి బొల్తా పడిన ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల.. డ్రైవర్ జ్ఞానేశ్వర్ అనంతపురం నుంచి లోడ్ తీసుకొని కర్నూలు జిల్లా ఆదోని బయలుదేరాడు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్యామల, డ్రైవర్ జ్ఞానేశ్వర్

అయితే జొన్నగిరి శివారులో చెరువు కట్ట వద్ద వేగంగా వెళ్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న గుంతలో బోల్తా పడింది. లారీలో ఇరుక్కున్న డ్రైవర్ జ్ఞానేశ్వర్‌ను 108 సిబ్బంది శ్రమించి బయటకు తీసి గుత్తి ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు

తాడిపత్రి టౌన్: బ్రాహ్మణపల్లిలో శుక్రవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 60 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి, 10 మందిని కంటి ఆపరేషన్లను ఎంపిక చేసినట్లు కంటి వైద్యాధికారి మధుసూదనరాజు తెలిపారు. చుక్కలూరు వైద్యాధికారి లావణ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు

గుత్తి రూరల్: గాజులపల్లిలో నాటుసారా విక్రయిస్తున్న రామాంజనేయులు అనే వ్యక్తిని శుక్రవారం సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి ఇంట్లో దాచిన 4 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్‌ఐ అలీ అహ్మద్ తెలిపారు.

బడుగుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 27వ వార్డు ఆస్పత్రి పాలెం, బుక్కపట్నం వీధిలో శుక్రవారం ఉదయం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక సీబీరోడ్డులోని సుగుణ లాడ్జి వద్ద ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు స్వాగతం పలికారు. వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు టీకే ఫయాజ్, రామచంద్రతో ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. గ్రామాల్లో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలను అందించడంలో దేశ చరిత్రలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థులకు సీఎం జగనన్న మేలు చేకూర్చరన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కౌన్సిలర్ రంగనాథరెడ్డి, చిన్ననాగిరెడ్డి, రాఘవేంద్ర, మాజీ కౌన్సిలర్లు వరదలయ్య, బాబు, రంగనాథరెడ్డి, నాయకులు బాబయ్య, బాబా, నాగరంగయ్య, అన్వర్, రియాజ్, బషీర్, శ్రీనివాసులు, లక్ష్మీరంగయ్య, రామకృష్ణ, కిట్టు, వేణు, మనోజ్‌కాశీ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: నవరత్నాల పథకాలతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం రామకోటి,షేక్‌పల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు నాలుగేళ్లలో అందించిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈసందర్భంగా పలు సమస్యలను స్థానికులు విన్నవించగా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, సర్పంచు ఓబులమ్మ, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు చిక్కేపల్లి రామేశ్వర్ రెడ్డి, ముచ్చుకోట అమర్‌నాథ రెడ్డి, స్థానిక నాయకులు జనార్ధన్‌రెడ్డి, అశోక్ రెడ్డి, సంజీవరెడ్డి, నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ధర్మకర్త, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

చౌడేశ్వరీదేవి ఆలయానికి రూ.2 లక్షల విరాళం

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన చౌడేశ్వరీదేవి ఆలయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయం ప్రారంభ సమయంలో కమిటీ సభ్యులకు ఇచ్చిన మాటకు కమిటీ సభ్యులకు శుక్రవారం తన స్వగృహంలో నగదు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పాశం రంగస్వామియాదవ్, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, బీసీ విభాగం నేత వెంకటస్వామిగౌడ్, ప్రకాష్‌రెడ్డి, శేషారెడ్డి, చిన్నవడుగూరు మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

గుత్తి: పట్టణంలోని 21వ వార్డులో రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డీఈ ఇంతియాజ్ పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వాల్మీకి శివ, వార్డు ఇన్‌చార్జ్ పాల్గొన్నారు.

డీపీఓ ఆకస్మిక తనిఖీ

పామిడి: పామిడి పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పామిడిలో నిర్మిస్తున్న సీసీరోడ్లను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఈసందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. పంచాయతీరాజ్ డీఈ మురళీధర్, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ ఉన్నారు.

సచివాలయ సేవలు సక్రమంగా అందించండి

బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాల్లో ప్రజలకు సక్రమంగా సేవలు అందించాలని మండల ఎంపీడీఓ విజయ భాస్కర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కొర్రపాడు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత చెదుల్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఏపీఓ శ్రీదేవి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పుట్లూరు: కోమటికుంట్ల, సి.వెంగన్నపల్లి గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపీడీఓ యోగానందరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాలలో రికార్డులను పరిశీలించి వలంటీర్ల పనితీరుపై ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శి రామాంజులరెడ్డి ఉన్నారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయభాస్కర్

పెద్దవడుగూరు: చిత్రచేడు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటు లో ఉండి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

మృతుడి కుటుంబానికి పరామర్శ

పామిడి: ఎద్దులపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత రమేష్‌రెడ్డి(65) అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ యువనేత మంజునాథ్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకుని రమేష్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకున్న ఎద్దులపల్లి మాజీ సర్పంచ్ నీలం ఆనంద్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట సింగిల్‌విండో మాజీ ప్రెసిడెంట్ చుక్కలూరు రామకృష్ణారెడ్డి, మండల రూరల్ సచివాలయాల కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి ఉన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

బుక్కరాయసముద్రం: రైతులు పంటలు సాగు చేసే సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని రెడ్డిపల్లి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామసుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఏరువాక కేంద్రంలో రిలయన్స్ ఫౌండేషన్ ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతులతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను కోసిన తర్వాత పొలాల్లో తేమ ఉన్నప్పుడు దుక్కులు చేసుకోవాలన్నారు. దుక్కిలోకి 4-5 టన్నుల సేంద్రియ ఎరువులను వేసుకోవాలన్నారు. వేరుశనగ విత్తనం విత్తే సమయంలో భాస్వరం, పొటాష్, ఎరువులను వేసుకోవాలన్నారు. వర్షాధార పంటలకు ఎకరాకు 100 కిలోల సూపర్ పాస్పేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 18 కిలోల యూరియాను విత్తే సమయంలో వేసుకోవాలన్నారు. నీటి పారుదల పంటలకు ఎకరాకు 100 కిలోల సూపర్ పాస్పేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, ఆఖరి దుక్కిలో వేసుకోవాలని సూచించారు. విత్తే సమయంలో 18 కిలోల యూరియా వేసుకోవాలన్నారు. 30 రోజుల తరువాత 9 కిలోల యూరియాను వేసుకోవాలన్నారు. రిలియన్ రైతు ఫౌండేషన్ మేనేజర్ ప్రకాష్ మాట్లాడుతూ రైతులు మరింత సమాచారం తెలుసుకునేందుకు రిలియన్స్ ఫౌండేషన్ వారి టోల్‌ఫ్రీ నెంబర్- 18004198800 నంబరులో సంప్రదించాలని సూచించారు.

'ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తా'

తాడిపత్రి: అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం చిన్నపొడమల పంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ సిబ్బందికి కేటాయించిన ఇళ్ల స్థలాలను(బీఎల్‌ఓ కాలనీ) ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన అంగన్‌వాడీ కార్యకర్తలు ఇళ్లు నిర్మించుకునేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. బీఎల్‌ఓ కాలనీలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. కాలనీలో ముళ్లకంపలు తొలగించడంతోపాటు సొంత డబ్బుతో రస్తా ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు సత్కరించారు. కార్యక్రమంలో చిన్నపొడమల ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతిలత, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల సమగ్రాభివృద్ధే లక్ష్యం

గుంతకల్లు రూరల్: చిన్నారుల సమగ్రాభివృద్ధే అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీదా పేర్కొన్నారు. శుక్రవారం నెలగొండలో జన భాగీదారీ కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నారులు, గర్భిణులు బాలింతలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ చిన్నారుల ఎదుగుదలలో అంగన్‌వాడీ కేంద్రాల ప్రాముఖ్యత వివరించారు. మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

గుంతకల్లు: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విద్యుత్ చార్జీలు పెంపుపై వివిధ పార్టీలు, ప్రజాసంఘల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దుబాటు చార్జీలు అంటూ ట్రూ అప్ పేరిట విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారంను మోపుతున్నారని ఆరోపించారు. సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు, సీపీఐ నాయకులు ఎం.వీరభద్రస్వామి, గోపీనాథ్, ఎస్‌ఎండీ గౌస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ దౌల్తాపురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నెలలోపు అభ్యంతరాలు తెలియజేయండి

గుంతకల్లు రూరల్: మండలంలోని ఏడు గ్రామాల్లో రీసర్వే పూర్తయిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి అభ్యంతరాలున్నా నెల రోజుల్లోపు సంబంధిత సచివాలయం లేదా తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని తహసీల్దార్ రాము సూచించారు. శుక్రవారం నక్కనదొడ్డి తహసీల్దార్ రైతులకు ఫారం 09 నోటీసులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం, నక్కనదొడ్డి, పాతకొత్తచెరువు, దంచర్ల, వైటీ.చెరువు, నెలగొండ, సంగాల గ్రామాల్లోని 4981.14 ఎకరాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు. రీసర్వే డీటీ ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు అభినందనలు

గుంతకల్లుటౌన్: గుంతకల్లు ఆర్టీసీ డిపోలో పని చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేసిన డ్రైవర్, కండక్టర్‌లను డిప్యూటీ సీఎంఈ మోహన్‌కుమార్ అభినందించారు. శుక్రవారం సాయంత్రం డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆదర్శ ఉద్యోగులైన వి.నాగసుధ(పల్లెవెలుగు కండక్టర్), జయరాజ్(ఎక్స్‌ప్రెస్ కండక్టర్), డ్రైవర్లు శ్రీరాములు, కృష్ణంరాజులకు ఆయన ప్రశంసాపత్రాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ బాలాజీ దయాళ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హీరో ప్రభాస్ ఫ్యాన్స్ సందడి

పామిడి: ఆదిపురుష్ చిత్రం విడుదలను పురస్కరించుకుని స్థానిక హనుమాన్ థియేటర్ వద్ద శుక్రవారం హీరో ప్రభాస్ ఫ్యాన్స్ సందడి చేశారు. ఈసందర్భంగా సినిమా సూపర్ హిట్ కావాలని ఆకాంక్షిస్తూ హీరో ప్రభాస్ చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. 500 టెంకాయలు సమర్పించి. ఓ వీరాభిమాని హీరో చిత్రపటం వద్ద 50 పొర్లు దండాలు పెట్టాడు.

పంచాయతీ వర్కర్ ఆత్మహత్య

గార్లదిన్నె: స్థానిక పంచాయతీ కార్యాలయంలో వంచాయతీ వర్కర్‌గా పనిచేసే నల్లప్ప(52)అనే వ్యక్తి శుక్రవారం పురుగుమందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. శుక్రవారం ఉదయం నల్లప్ప వంచాయతీ కార్యాలంయలో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితి ఉన్న అతడిని గమనించిన తోటి సిబ్బంది వెంటనే అతడిని అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

డ్రిప్ప వాడకంపై అవగాహన

బుక్కరాయసముద్రం: రెడ్డిపల్లిలో రైతులు, నిరుద్యోగ యువకులకు డ్రిప్పు వాడకంపై శనివారం అవగాహన కల్పించారు. ఏపీఎంఐపీ పీడీ ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 13,500 హెక్టార్లలో సూక్ష్మసేద్య పరికరాలు అందించామన్నారు. ఈ ఏడాది 12,500 హెక్టార్లకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, మైక్రో ఇరిగేషన్ ఇంజినీరు శంకర్‌రెడ్డి, దిలీప్, సతీష్, హెచ్ఓ రత్నకుమార్, నెట్టికంటయ్య, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.